## ప్రతిపక్ష పార్టీల మాటలను తిప్పికొట్టాలి

- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



8లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 35




# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

గురువారం 13, ఏప్రిల్ 2023 8 పేజీలు


## 'రంజాన్' పండుగను సంతోషంగా జరుపుకోవాలి

2 లో



... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త : రంజాన్ పండుగను అందరూ కలిసి మెలిసి సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మంఇరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి ముస్లీం మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పండుగను అందరూ కలిసిమెలిసి సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.

## మంచిర్యాల జిల్లాలో... 'రియల్' మాఫియా'

2లో

- స్థలాల ముందు బంధాలు బంధుత్వాలకు విలువలేదు
- పెరుగుతున్న స్థిరాస్తి వివాదాలు, కబళిస్తున్న ప్రాణాలు
- డబ్బుకిస్తున్న విలువ ప్రాణానికి లేదు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లాగా ఏర్పడినప్పటి నుండి భూముల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఇదే అదునుగా రియల్ మాఫియా పేట్రెగిపోయి ఆక్రమణలకు, అక్రమాలకు, బెదిరింపులకు పాల్పడుతూ ప్రాణాలను కూడా హరించే స్థాయికి పెరిగిపోయింది.



## ప్రజల రక్షణ, సంక్షేమమే పోలీసుల లక్ష్యం



2 లో..

- అసాంఘీక శక్తులకు సహకరించవద్దు జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్
- కాగజ్‌నగర్ మండలంలోని మారుమూల ప్రాంతం మాణిక్ పటార్ సందర్శన
- పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ కిట్,
- బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణి

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంత ప్రజల రక్షణ, సంక్షేమమే పోలీసుల లక్ష్యమని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె. సురేష్ కుమార్ ఐపీఎస్ అన్నారు.



2లో...

## జిల్లా ప్రజలు డయల్ 100ను విరివిగా వినియోగించాలి'

ఆదిలాబాద్, ప్రభాతవార్త: బుధవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో గల సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారుల సమక్షంలో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గత నెలలో జరిగిన నేరాలపై కేసుల నమోదు వాటి స్థితిగతులు, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై త్వరితగతిన పరిశోధన పూర్తి చేసి త్వరగా నేరస్తులకు న్యాయం స్థానంలో శిక్ష పడేలా విచారణ పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## రంజాన్" పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి....

2లో...



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజు నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన రంజాన్ గిఫ్ట్ ప్యాక్ పంపిణీలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డితో కలిసి రంజాన్ కానుకలను పంపిణీ చేశారు.

## స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

2 లో

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త రాబోయే ఎన్నికలకు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.

బుధవారం హైదరాబాద్ నుండి సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఓటరు జాబితాలో పి.ఎస్.ఈ. ఎంట్రీ ధృవీకరణ, ఓటరు ఎపిక్ కార్డుల జారీ, బూత్ స్థాయి అధికారుల నియామకం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# మంచిర్యాల జిల్లాలో రియల్ మాఫియా

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఈ నీచ సంస్కృతికి 15 సంవత్సరాల కిందటే బీజం పడింది. స్థలాల ముందు బంధాలకు, బంధుత్వాలకు విలువ లేకుండా పోయింది. పోలీస్ స్టేషన్లకు వస్తున్న ఫిర్యాదుల్లో 80 శాతం భూవివాదాలకు సంబంధించినవి జిల్లా కేంద్రంతో సాటు గద్దె రాగడి, ముల్కల్ల, వేంపల్లి, మందమర్రి, బెల్లంపల్లి, చెన్నూర్ నెన్నెల, కన్నేపల్లి, భీమిని, జైపూర్, ఇందారం ఇలా పలు ప్రాంతాలలోని స్థలాలన్ని వివాదాలుగా మారుతున్నాయి. మంచిర్యాల పట్టణంలో 15సంవత్సరాల క్రితం 200 గజాల స్థలం 2లక్షలుగా ఉంటే అది ఇప్పుడు 30లక్షలు దాటింది. స్థలాల రెట్లు పెరిగిపోవడంతో వాగులు, కాలువలు, చెరువులు అన్యాక్రాంతమవుతున్నాయి. వాటిని చదును చేసి విక్రయాలు చేస్తున్నారు. అత్యాశతో ఒకే సర్వేనెంబర్‌తో ఉన్న ఒకే భూమిని ఇద్దరు ముగ్గురు పేరున రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఒకరి పేరు మీద ఉంటే కబ్జాలో ఇంకోకరు ఉంటున్నారు. ఇదే వివాదాలకు దారితీస్తుంది. ఏజెన్సీ ప్రాంత భూములు కూడా వివాదాలకు లోనవుతున్నాయి. మంచిర్యాలకు అతి సమీపంలో ఉన్న నస్పూర్ మున్సిపాలిటీలోని ప్రభుత్వ భూములు కొందరి నాయకులకు కనుసన్నల్లోనే కనుమరుగవుతున్నాయి.

**--నాయకుల అధికారులు అండదండలతోనే...**

ఈ తతంగం అంతా బడా బాబుల కనుసన్నలలోనే జరుగుతుంది. వీరే పెట్టుబడులు పెట్టి బినామీల పేర్లతో వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. దీనికి తోడు నాయకుల, అధికారుల సహకారం ఉండటంతో ఈ వ్యాపారంలో ఉన్నవాళ్లు మరింతగా చెలరేగుతున్నారు.

**--గద్దె రాగడిలో జరిగిన హత్య ఈ కోవకు చెందినదే...**

ఒకే భూమిని ఇద్దరికి అమ్మడంతో ఒకరి పేరు రిజిస్ట్రేషన్ ఉండి మరొకరు కబ్జాకు వెళ్లడంతో వివాదం ముదిరి చంపే స్థాయికి చేరింది. నడిపెల్లి లక్ష్మీకాంతరావును హతమార్చే అంతా కక్ష లేకపోయినప్పటికి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. డబ్బే పరమావధిగా మానవత్వాన్ని మరిచి ఒక మనిషిని హత్య చేయడం అంటే రియల్ ఆగడాలు ఏ స్థాయికి చేరాయో ఈ సంఘటన వల్ల మనకి అవగతం అవుతుంది.

**---స్థలం కొనుగోలుదారులా తస్మాత్ జాగ్రత్త...**

స్థలాన్ని కొనుగోలు చేసేటప్పుడు పూర్తి డాక్యుమెంట్స్‌ని పరిశీలించిన తర్వాత అసైన్డ్ ల్యాండ్, లావన్‌పట్టనా, ట్రైబల్ ట్యాండా అది వారి పేరు మీద ఉందా లేక వేరే వారికి ట్రాన్స్ ఫర్ అయిందా ముందుగా అన్ని వివరాలు తెలుసుకున్న తర్వాతే ముందడగు వేయండి. తెలిసినవారిని స్నేహితులని, బంధువులని నమ్మి మోసపోకండి.

# ప్రజల రక్షణ, సంక్షేమమే పోలీసుల లక్ష్యం

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యంత మారుమూల ప్రాంతమైన కాగజ్‌నగర్ మండలంలోని మాలిని గ్రామ పంచాయతీ పరిధిలో గల మాణిక్ పటార్ ప్రాంతాన్ని సుమారు ఎనిమిది కిలో మీటర్ల వరకు ద్విచక్ర



వాహ నంపై ప్రయాణం సందర్శించి అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులు, మహిళలకు చీరలు,యువతకు వాలీబాల్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ యువత, ప్రజలు మావోయిస్టుల ప్రలోభాలకు లోనూ కావద్దని,వారికి సహకరించవద్దని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయమాటలు నమ్మవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు ప్రజలకు ఎళ్లప్పుడు అందుబాటులో ఉండి సహకరిస్తారని తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వం, పోలీసుల ద్వారా పరిష్క రించు కోవాలని పేర్కొన్నారు. యువత మావోయిస్టులకు ఆకర్షి తులు కావద్దని, ఉన్నత చదువులు చదవాలని, ప్రభుత్వం జిల్లాలో ఉచిత విద్య, ఉచిత హాస్టర్ సదుపాయం కల్పించిందని వాటిని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని పిల్లలను, యువతను వారి తల్లిదండ్రులు చదివించాలి అని తెలిపారు. గ్రామంలో నిషేధిత గంజాయి సాగును పండించవద్దని అన్నారు. గ్రామస్థులు ఎస్పీకి పలు సమస్యలు విన్నవించగా పోలీసులు మీకోసం కార్యక్రమం ద్వారా జిల్లాలో, గిరిజన ప్రాంతాల్లో ఎన్నో సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మీ ప్రాంత సమస్యలు జిల్లా పాలనాధికారితో చర్చించి పరస్పర సహకారంతో సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పి



తెలిపారు. కమ్యూనిటి పోలీసింగ్ వల్ల ప్రతీ మారుమూల ప్రాంతాల్లో పోలీసులు అందు బాటులో ఉంటారని, అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్‌లో తెలియ జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, కౌటాల సీఐ సాదిక్‌పాషా, కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సోనియా, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు డయల్ 100ను విరివిగా వినియోగించాలి

### - జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటిపేజి తరువాయి :** అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా సాయుధ బలగాలతో కూడిన రెండు హైవే పెట్రోలింగ్‌లను ప్రతిరోజు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, ఎస్సై స్థాయి అధికారిని పర్యవేక్షించే విధంగా ఉండాలని సూచించారు. అన్ని పోలీసు స్టేషన్‌లో ఉన్న 16 వర్టికల్స్‌లపై వారి పనితీరుపై సమీక్షా నిర్వహించారు. ముఖ్యంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు



స్టేషన్ల వారిగా ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా గ్రామ ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రజలలో డయల్ 100పై అవగాహనను కల్పించి ప్రజలందరూ డయల్ 100ను విరివిగా వినియోగించే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదుదారు యొక్క ఫిర్యాదును స్వీకరించి బాధితునికి త్వరితగతిన న్యాయం చేకూర్చే విధంగా సిబ్బందిని కేటాయించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో గౌరవంగా వ్యవహరించాలని రిసెప్షన్ సెంటర్స్ పోలీసు సిబ్బందికి తెలియజేస్తూ వారిని నిరంతరం పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. గత నెలలో 16 వాటికల్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 16 మంది సిబ్బందికి, 3 నెలలో వివిధ అంశాలలో ప్రతిభ కనబర్చిన 8 మంది పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాస్‌రావు, బి రాములు నాయక్, సి సమైజాన్‌రావు, డీఎస్పీలు వి ఉమేందర్, సీహెచ్ నాగేందర్, పి. శ్రీనివాస్, సీఐలు కె పురుషోత్తం, కె.సత్యనారాయణ, బి.రఘుపతి, కె.నరేష్, ఐ సైదారావు, మల్లేష్, ప్రేమ్‌కుమార్, నరేష్, అశోక్, జె.గుణవంతరావ్ పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు కానుకలను అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాల వారీగా మొత్తం 6000 గిఫ్ట్‌ప్యాక్‌లు వచ్చాయని, నిర్మల్‌కు 2000, ముధోల్‌కు 2500, ఖానాపూర్‌కు 1500 వచ్చాయని తెలిపారు.



అంతకుముందు నూతనంగా నిర్మిస్తున్న ఈద్గాను జిల్లా కలెక్టర్‌తో కలిసి సందర్శించారు. నూతనంగా నిర్మిస్తున్న ఈద్గా పనులను పరిశీలించి రంజాన్ పండుగ రోజు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమలో అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, ఆర్డీవో స్రవంతి, తహసిల్దార్ సుభాష్ చందర్, ప్రభాకర్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### ... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :**



రంజాన్ సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గఆనికి 1 వేయి 500 కానుకల కిట్లను కేటాయించడం జరిగిందని, ముస్లీం మత పెద్దలు కమిటీగా ఏర్పడి నియోజక వర్గంలోని మండల వారిగా కానుకల కిట్లను పంపిణి చేసేందుకు కార్యచరణ రూపొంది ంచుకో వాలని, స్థానిక శాసన సభ్యుల సమన్వయంతో పంపిణికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి షేక్ రబ్బానిని ఆదేశించారు. అర్హులైన పేదలకు కానుకలు అందే విధంగా మత పెద్దలు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, ఇఫ్తార్ విందు ప్రదేశాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, ముస్లీం మత పెద్దలు, మసీద్ కమిటి సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఓటరు జాబితాను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా, స్పష్టంగా తయారు చేయాలని తెలిపారు. ఓటరు జాబితా నుండి తొలగించిన వారి వివరాలను పరిశీలించి ధృవీకరించాలని, ఫోటో జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన, మరణించిన వారి వివరాలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను జాబితా నుండి తొలగించాలని, తొలగించిన ఓటర్లకు సంబంధించి పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలని, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తొలగించిన ఓటర్ల వివరాలు, అవసరమైన పత్రాలను మరొకసారి పరిశీలించి ధృవీకరించాలని తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పనలో బూతన స్థాయి అధికారుల పాత్ర కీలకమైనదని, 7 రోజులలోగా తొలగించి ప్రభుత్వ సిబ్బందిని నియమించాలని తెలిపారు. ఓటరు నమోదు, సవరణ, తొలంగింపుల కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పొరపాట్లులేని స్పష్టమైన జాబిత రూపొందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని 17వేల 687 మంది ఓటర్ల వివరాలు జాబితా నుండి తొలగించబడ్డాయని వివరాలను మరొకసారి పరిశీలిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి.రాహుల్ కలిసి సంబంధిత అధికారులలో ఓటరు జాబితా రూపకల్పన, సవరణలు, తొలగింపులపై సమీక్ష నిర్వహించారు. ఫోటో సిమిలర్ ఎంట్రీలను ఆర్.ఇ.ఓ.లు తహసిల్దార్లు ప్రత్యేకంగా పరిశీలించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో అర్హులైన వారికి ఓటరు హక్కులు కల్పించాలని, ఓటరు జాబితా నుండి డూప్లికేట్ ఓటరు కార్డు కలిగిన వారికి నోటిసులు జారీ చేసి తొలంగిపు చర్యలు చేపట్టాలని, 2 లేదా ఎక్కువ ప్రదేశాలలో నమోదు అయి ఉన్న ఓ

## నేటి ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోండి

### - ప్రాజెక్టు అధికారి వరుణ్‌రెడ్డి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈనెల 13వ తేది గురువారంరోజు ఉదయం 10 గంటలకు స్థానిక కొమురంభీం ప్రాంగణంలోని యువజన శిక్షణ కేంద్రం ఉట్నూరులో ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారి వరుణ్‌రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. గిరిజన నిరుద్యోగ యువతీ,యువకులు ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫ్లిఫ్‌కార్ట్, సెక్యూరిటీస్, రిలయన్స్ ఫ్యాషన్ ఫ్యాక్టరీ, వాహన టెక్నాలజీ, ఎస్బిఐ క్రెడిట్‌కార్డ్స్, ఏపి బయో ఫెర్టిలైజర్స్ అండ్ హెల్త్‌కేర్ కంపెనీలలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతుందని తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ, యువతీ యువకులు తమ బయోడేటా, విద్యార్హత ధృవీకరణపత్రాల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని, 18 నుంచి 30 సంవత్సరాల వయస్సుగల వారు అర్హులని అన్నారు. మరిన్ని వివరాలకు 9493535052, 9666748105 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# బీజేపీ పటిష్టతకు పకడ్బందీగా చర్యలు

- ప్రజలతో మమేకమయ్యేందుకు బీజేపీ ఆత్మీయ సమ్మేళనం
- పల్లెపల్లెకు, గడప గడపకు మోహన్‌రావు పాటిల్ పేరిట కార్యక్రమం
- ప్రధాని మోదీ ప్రగతిపై విస్తృత ప్రచారానికి ముమ్మర ఏర్పాట్లు
- వచ్చేనెల 5న కుంటాల మండలం సూర్యపూర్ నుంచి శ్రీకారం
- ఆత్మీయ సమ్మేళనం పేరిట కార్యకర్తలతో ప్రత్యేక భేటీ





*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
భారతీయ జనతాపార్టీ పటిష్టతకు పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని బీజేపీ సీనియర్ నాయకులు మోహన్‌రావుపాటిల్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజు ఆయన మాట్లాడుతూ ముథోల్ నియోజకవర్గ పరిధిలో రాజకీయం రసవత్తరంగా మారిందని, ఎన్నికలకు మరో అర్ధసంవత్సరానికి పైగా కాలం ఉన్నప్పటికి ఎన్నికల వాతావరణం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోందన్నారు. ఆయా పార్టీల నుంచి అసెంబ్లీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న నాయకులు వ్యూహ ప్రతివ్యూహాలతో ముందుకు సాగుతున్నామన్నారు. తాను అభ్యర్థిత్వం ఖరారు చేయించుకునేందుకు ఎన్నికల పోరుబాట చేసేందుకు రంగం సిద్దం చేస్తున్నామని అన్నారు. ఒకవైపు అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ మరో వైపు పార్టీ పటిష్టతకు పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇంకోవైపు బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ, జనంతో మమేకమవుతూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నామన్నారు. నియోజకవర్గ పరిధిలో పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావాహుల నుంచి తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో ప్రత్యేకతను చాటుకుని తన అభ్యర్థిత్వాన్ని చాటుకునేందుకు అలుపెరుగని రీతిలో శ్రమిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే వచ్చే నెల 5 నుంచి పల్లె పల్లెకు బీజేపీ, గడప గడపకు మోహన్‌రావు పాటిల్ పేరిట కార్యక్రమాన్ని చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుంటున్నామన్నారు. ఇందుకోసం పార్టీ శ్రేణులను, తన అనుచర గణాన్ని సంసిద్దులుగా చేసుకునేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

**కుంటాల మండలం సూర్యపూర్ నుంచి శ్రీకారం...**

ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, సాధించిన విజయాలను, చేపట్టిన సంస్కరణలను అభివృద్ధిపై విస్తృత ప్రచారం నిర్వహిస్తామన్నారు. పార్టీ పటిష్టతకు తన నాయకత్వాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.

**ఆత్మీయ సమ్మేళనంలో అనుచరులు...**

భైంసాలోని దారాబ్జీ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బోస్లే మోహన్‌రావు పాటిల్ నియోజకవర్గ పరిధిలోని తన అనుచర గణం పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఇంటింటికి బిజపి, గడప గడపకు మోహన్‌రావు పాటిల్ పేరిట నిర్వహించే కార్యక్రమాన్ని వివరించారు. అనుచరులు, పార్టీ నాయకుల అభిష్టం మేరకు పలు కార్యక్రమాలను రూపొందించి అమలు చేసి ముందుకు వెళ్తున్నామన్నారు. ముథోల్ నియోజకవర్గ పరిధిలో రాజకీయాలు రసవత్తర స్థాయికి చేరుకోనున్నాయి. ఎన్నికల వేడి రాజుకునే పరిస్థితులు ఏర్పడనున్నాయి.

# నిర్మల్ వార్త

## ప్రజల వద్దకే ఆర్టీసీ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



లక్ష్మణచాంద మండలం మునిపెల్లి గ్రామంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ సాయన్న నిర్వహించారు. గ్రామస్థుల కోరిక మేరకు బస్సులు నడుపుతున్నామని, ఆశించినంత ఆదాయం రావడం లేదని డిపో మేనేజర్ పేర్కొన్నారు. బస్సుల ముందర ఆటోలు వెళ్లకుండా ఆపాలని ఆయన కోరారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభప్రదం అని, ఆర్టీసీబస్సులోనే ప్రయాణించాలని ఆయన కోరారు. అదనంగా మండల కేంద్రం గుండా ట్రిప్పులు నడపాలని గ్రామస్థులు కోరడం జరిగిందని, నడుస్తున్న బస్సులకు ఆదాయం పెరిగితే అదనంగా ట్రిప్పులు వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ వెంకటరెడ్డి, అబ్బడి ముత్యంరెడ్డి, అయిండ్ల చిన్నభీమారెడ్డి, ముక్కెర గోపాల్, విడిసి సభ్యులు ఆర్టీసీ సిబ్బంది, లక్క నర్సయ్య, టి.వి రమణ పాల్గొన్నారు.

## సైన్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో అక్షర పాఠశాల విద్యార్థుల ప్రతిభ

*ముథోల్, ప్రభాతవార్త :*



ముథోల్ మండల కేంద్రంలోని అక్షర పాఠశాల విద్యార్థులు సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు, బంగారు పథకాలను అందజేసి అభినందించారు. అలాగే పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మైసాజి, మండల వ్యవసాయశాఖ అధికారి ఆజ్మీర భాస్కర్ నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పథకాలను అందజేసి అభినందించారు. మండల విద్యాధికారి మైసాజీ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అక్షర పాఠశాలలో కూడా ఒలింపియాడ్ పరీక్షలు నిర్వహించి విద్యార్థులు బంగారు పథకాలు సాధించడం అభినందనీయమన్నారు. పోటీ పరీక్షల్లో ప్రతిభకనబరిచి భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదుగుతారని అన్నారు. పాఠశాల డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ 2018-19 లో కూడా అక్షర పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అక్షర, సాహితి ఇంటర్నేషనల్ స్థాయిలో ర్యాంకులు సాధించారని, ఇప్పుడు 100 మందికి పైగా పరీక్షలు రాయగా సుమారు 60 మంది ఉత్తీర్ణులై బంగారు పథకాలు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయికుమార్, ఉపాధ్యాయులు విజయ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14న అధికారికంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*
ఈనెల 14వ తేదిన అంబేద్కర్ జయంతి వేడుకలను కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారికంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ వరుణ్‌రెడ్డి తెలిపారు. ఈనెల 14న ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి కార్యాలయంలోని శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్సీ కుల సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

## సంఘం బలోపేతానికి కృషిచేయాలి

*ముథోల్, ప్రభాతవార్త :*



బాసర మండలం కిర్గుల్(బి) గ్రామంలో బుధవారం రోజు మున్నూరుకాపు సంఘ భవనంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ల రమేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ మున్నూరుకాపుల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. ఐక్యంగా ఉంటూ మన ఆశయాలను నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నూతన మున్నూరుకాపు సంఘ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా సంఘం ఉపాధ్యక్షులు జంగం రాజేంధర్, మీడియా కన్వీనర్ కోర్వ శ్యామ్, సభ్యులు అంబటి శ్రీనివాస్, మండల సంఘం ప్రధాన కార్యదర్శి జంగం రమేష్, ఉపాధ్యక్షులు రావుల భోజన్న, సహ కార్యదర్శి బైరవశెట్టి సంజీవ్, సభ్యులు కొత్తపేట రత్నాకర్, బాసర వీడీసీ సభ్యులు రాజేంధర్, రాములు, కిర్గుల్ బి గ్రామ సంఘం అధ్యక్షులు అజ్జని ప్రభాకర్, సభ్యులు రాజన్న, సతీష్, రాజు, నవీన్, రాజేంధర్, మహేంధర్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ వన్యప్రాణులకు నీరు, పండ్లు అందజేత

*సారంగాపూర్, ప్రభాతవార్త :*
ఆదిలాబాద్ ఘాట్‌సెక్షన్‌లో వన్యప్రాణులకు నీరు, ఆహార పదార్థాలను కూతడి సత్య నారాయణ బుధవారం రోజు అందించారు. తన తండ్రి అయిన కూతడి నడ్పి గజ్జారాం రెండవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు సత్యనారాయణ, ఆయన మిత్రులతో కలిసి ఆదిలాబాద్ ఘాట్ సెక్షన్‌లోని వన్యప్రాణులకు నీరు, పండ్లను అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఎండాకాలంలో వన్యప్రాణులకు నీరు, ఆహార పదార్థాలు లేక మరణిస్తున్నాయని, వన్యప్రాణులకు ఏదో ఒక రకంగా శుభకార్యం రజున ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని యువకులకు, సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజురెడ్డి, దినేష్, మహేష్‌లు ఉన్నారు.

## ఈద్గా నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



నిర్మల్ పట్టణ శివారులోనఇ చించోలి(బి) గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఈద్గా పనులను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి బుధవారం రోజు పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని, ఈనెల 18వ తేదిన రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ చేతులమీదుగా ఈద్గా ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు నూతన ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, డీఎస్పీ జీవన్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయంలో పరిష్కారవేదిక

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను వినియోగించుకోవాలని సిజిఆర్ఎఫ్ ఛైర్మెన్ ఈశ్వరయ్య అన్నారు. నిర్మల్ విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వినియోగదారులు తమ సమస్యలను సిజిఆర్ఎఫ్ కు తెలియజేయాలని అన్నారు. లో వోల్టేజి, హైవోల్టేజి, తదితర సమస్యలు తలెత్తినప్పుడు టోల్ నెంబర్ 1912కు ఫిర్యాదు చేయాలన్నారు.

# భావి తరాల కోసం కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

**-ఈ నెల 14న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి**
**-మాజీ సీఎల్పీ నాయకుడు వి. హనుమంతరావు**

నస్పూర్, ప్రభాతవార్త



భావితరాల బంగారు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మాజీ సీఎల్పీ నాయకుడు వి. హనుమంతరావు అన్నారు. బుధవారం ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరితో కలిసి సభ స్థలాన్ని హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలో నిర్వహించే జై భారత్ సత్యాగ్రహ సభను బడుగు, బలహీన వర్గాల ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు, సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బొగ్గు గనులతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క వేర్వేరు ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్నారన్నారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. బిజెపి మత విద్వేషాలు రెచ్చగొట్టి, దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తోందన్నారు. అదానీ అవినీతి పై ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీపై తప్పుడు కేసులు పెట్టి, అనర్హత వేటు వేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ భారత ప్రధాని కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని, తామంతా కలిసి ఉన్నామని తెలిపారు. కుల ప్రాతిపదికన జనాభా లెక్కలు చేపట్టకుండా మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కు ప్రాతిపదికన జనాభా లెక్కలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురిమిళ్ల వేణు, ఐఎన్టీయూసి నాయకుడు జెట్టి శంకర్ రావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నస్పూర్, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేయాలను మహోన్నత లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజందరూ సద్వినియోగం చేసుకోవాలని నస్పూర్ మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ వంగ తిరుపతి అన్నారు. స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం వంగ తిరుపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బాయ్య, కౌన్సిలర్ మర్రి రాజమౌళి, మాజీ ఎంపీటీసీలు మేదం తిరుపతి, గట్టు శ్రీనివాస్, బిఆర్ఎస్ 22వ వార్డు అధ్యక్షులు ఎంబడి సమ్మయ్య, రొడ్డ రాజు, డాక్టర్ వందన, ఎన్ఎంలు స్వప్న, కవిత, పుష్పలత, ఆశావర్కర్లు రజిత, శ్రీలత, పద్మ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ బత్తిని దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్, సిఓఈ సెట్ ఫలితాల్లో సత్తా చాటిన బెల్లంపల్లి విద్యార్థులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నడుస్తున్న సైనిక్ స్కూల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం వేరువేరుగా నిర్వహించిన సిఓఈ సెట్-2023 ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల బెల్లంపల్లి విద్యార్థులు ఏకంగా 12 మంది సీట్లు సాధించి ప్రభంజనం సృష్టించారు. గురుకులంలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న 65 మంది విద్యార్థులు ఈ సెట్లకు హాజరు కాగా వారిలో 12 మంది విద్యార్థులు ప్రతిభ చూసి సీట్లు సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా వేల మంది పోటీపడిన సైనిక్ స్కూల్ ఎంట్రాన్స్ టెస్ట్లో ముగ్గురు విద్యార్థులు, ఐఐటి నీటన శిక్షణ కేంద్రాలైన సిఓఈలలో 9 మంది విద్యార్థులు కలిపి మొత్తం 12 మంది సీట్లు సాధించినట్లు ప్రిన్సిపల్ ఐనాల సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికతో నిరంతరం విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలన్న డెడికేషన్తో పనిచేసిన సిబ్బంది సమిష్టి కృషి అని అన్నారు. ప్రస్తుతం స్టేట్ లెవెల్లో నడుస్తున్న నాలుగు బాయ్స్ మూడు గర్ల్స్ సిఓఈలలో అడ్మిషన్లు వచ్చిన విద్యార్థుల ఫలితాలు మాత్రమే వెల్లడించారని మిగిలిన రీజనల్ లెవెల్ 31 సిఓఈలలో ఈడ్మిషన్లకు సంబంధించిన ఫలితాలు త్వరలో వెల్లడించనున్నట్లు సంక్షేమ గురుకులాల కార్యదర్శి డి.రోనాల్డ్ రోస్ ఐఎఎస్ తెలిపానట్లు ప్రిన్సిపల్ వివరించారు. బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన పరీక్షలు ఏవైనా ఉత్తమ ఫలితాలే ధ్యేయంగా పనిచేస్తున్న బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపల్, బోధన సిబ్బందికి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య అభినందనలు తెలిపారు. ఏకంగా 12 మంది విద్యార్థులు సైనిక్ స్కూల్, పలు సిఓఈలలో సీట్లు సాధించిన సందర్భంగా చిన్నయ్య ఫోన్ ద్వారా విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఆదిలాబాద్ రీజియన్ సాంఘిక సంక్షేమ గురుకులాల రీజనల్ కోఆర్డినేటర్ కొప్పుల స్వరూప రాణి ఫోన్ ద్వారా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల విజయాలు పలువురికి స్ఫూర్తినిస్తున్నాయని ఈ సందర్భంగా ఆమె ప్రశంసించారు.

## చిన్నారి వైద్యానికి సిఎంఆర్ఎఫ్ లెటర్ను అందజేసిన ఎమ్మెల్యే

జన్నారం, ప్రభాతవార్త



చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ సిఎంఆర్ఎఫ్ శాంక్షన్ లెటర్ను అందించారు. జన్నారం గ్రామానికి చెందిన యట రాజన్న కుమర్తె స్వాతి అనారోగ్యంతో నిమ్స్లో చికిత్స పొందుతూన్నారు. ఆమె వైద్యానికి రూ.5లక్షలు అవసరమని వైద్యులు తెలుపడంతో ఆ గ్రామ ఉపసర్పంచ్ జంగం రవి ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఎమ్మెల్యే స్పందించి సిఎంఆర్ ఎఫ్ నుండి రూ. 5లక్షలు మంజూరుకు కృషి చేసి బుధవారం రోజున ఖానాపూర్లోని క్యాంప్ కార్యాలయంలో మంజూరు లెటర్ను ఎమ్మెల్యే రాజన్నకు అందజేశారు.

# వెలవెల సర్వసభ్య సమావేశం

హాజీపూర్, ప్రభాతవార్త






మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన హాజీపూర్ మండల సర్వసభ్య సమావేశం మంగళవారం వెలవెల బోయింది. మండలంలోని 17 మంది సర్పంచ్లకు గాను కేవలం ఐదుగురు సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. వీరిలో వైస్ ఎంపీపీ బేతు రమాదేవితో పాటు ఇద్దరు హాజీపూర్ ఎంపీటీసీ నోగాల సుజాత, ఫుడ్పూర్ ఎంపీటీసీ అన్నుబాయ్ మాత్రమే హాజరు కాగా కర్ణమామిడి ఎంపీటీసి గొల్ల భాగ్యవ్వ సమావేశం ముగింపుకు అరగంట ముందు వచ్చింది. సమావేశ ప్రారంభం కాగానే వైస్ ఎంపీపీ బేతు రమాదేవి మండలంలోని గుడిపేట గ్రామంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరగా సర్పంచులు, ఎంపీటీసిలు మండలంలోని గుడిపేట శివారులో 32 ఎకరాల ప్రభుత్వ భూమి అనుకూలంగా ఉందన్నారు. ఇక్కడ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తే ప్రాంతం మండలం అభివృద్ధి చెందుతుందని, కొందరికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. మండలంలోనే ఏర్పాటుకు కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని తీర్మానం చేసి ఎంపీడీఓకు అంజేశారు. రాపల్లి, బుద్దిపల్లి సర్పంచులు అనే మల్లేష్, అన్నం మధు సుధన్ మాట్లాడుతూ గ్రామాల్లో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపడితే సకాలంలో డబ్బులు రాకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. చేసిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నయన్నారు. వెంటనే డబ్బులు ఇప్పించి సర్పంచులకు న్యాయం చేయాలని కోరారు. పడ్డనీపల్లి సర్పంచ్ గొల్ల శ్రీనివాస్, వేంపల్లి సర్పంచ్ ఒలపు శారద మాట్లాడుతూ సర్పంచ్ పదవి ముగింపు కాలం ఆరు నెలలే ఉంది, ఈ ఆరు నెలల్లో తాము గ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులకు డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని ఎంపిడిఓకు మొరా ఎట్టుకున్నారు. సమావేశానికి పూర్తి స్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో సభ సాధారణంగా కొనసాగింది. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి నామమాత్రంగా సమావేశాన్ని పూర్తి చేశారు. మండల వైద్యాధికారి హరిణి తమ శాఖకు సంబంధించిన నివేదిక వినిపించన తర్వాత సిపిఆర్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డెమో ద్వారా సర్పంచులకు, ఎంపిటిసిలకు సిపిఆర్ విధానం గురించి తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ హాజీపూర్ మండలంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయుటకు ఎమ్మెల్యే దివాకర్ రావు సహకారంతో గుడిపేటలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శిల్పా, మండల వ్యవసాయ అధికారిని మార్గం రజిత, మండల పశువైద్యాధికారులు సరిత, శాంతిరేఖ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, ఈజీఎస్ ఏపిఎం మల్లయ్య, పడ్డనీపల్లి సింగిల్ విండో చైర్మన్ మల్రాజ్ రామారావు, జెడ్పి కో ఆప్షన్ నయాం పాషీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్లో సీటు సాధించిన విద్యార్థికి అభినందన

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ పట్టణానికి చెందిన బత్తుల జశ్వంత్ ఇటీవల నిర్వహించిన సైనిక్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి కరీంనగర్లోని రుక్మా పూర్ సైనిక్ స్కూల్ సీటు సాధించాడు. బుధవారం మంచిర్యాల గ్రామీణ సీఐ సంజీవ్ తన కార్యాలయంలో బత్తుల జశ్వంత్ను అభినందించారు. క్రమ శిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సృష్ట ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ అంబాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్వశక్తి కరణ సమ్మేళనం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక కీమ్స్ హాస్పిటల్‌లో నిర్వహించిన బూత్ స్వశక్తి కరణ సమ్మేళన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ బూత్ స్వశక్తి కరణ ఇంచార్జి యువమోర్చా జాతీయ నాయకులు సోలంకి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిది అల్లపూర్ శ్రీనివాస్, ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అంజన్న, భూమన్న, జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, ఆదిలాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నక్ విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చేర్లా మురళీ, సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ వీరభద్ర చారి, ఆసిఫాబాద్ నియోజక వర్గ కన్వీనర్ సొల్లు లక్ష్మి, కో కన్వీనర్ లోయ, మందాడే సుధాకర్, ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి దుర్గం విశాల్, ఆదిలాబాద్ పార్లమెంట్ విస్తరక్ రావి, సిర్పూర్ నియోజకవర్గం విస్తారక్ తిరుపతి, పాల్గొని వారు మాట్లాడుతూ ప్రజల్లో బీజేపి సంక్షేమ పతకాలు తీసుకువెళ్లాని బూత్ స్వశక్తి కరుణ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఆసిఫాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావును కోరారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిప్ప సురేష్, అడ్డూరి కృష్ణంరాజు, ఉపాధ్యాక్షులు దేవునూరి రమేష్, వారణాసి శ్రీనివాస్, మసాదే సంతోష్‌కుమార్, కార్యదర్శులు అడప సతీష్, వెంకట్ గౌడ్, రవి, ప్రచార కార్యదర్శి చీలా నితీష్, సురేష్‌చారి, సలహాదారులు వేణుగోపాల్, మహేష్, సభ్యులు, హన్నాన్



తదితరులు పాల్గొన్నారు.

# దళితులు ఆర్థికంగా ఎదిగేందుకే దళితబంధు

**- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :



దళితులు ఆర్థికంగా ఎదిగేందుకే దళితబంధు పథకాన్ని సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టారని జిల్లా వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని విజయబస్తిలో దళితబంధు ద్వారా ఏర్పాటు చేసిన దళితబంధు యూనిట్ పుష్ప క్లాత్ స్టోర్‌ను జిల్లా వైస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాతరదేశ చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా దళితులు ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దళితబంధు పథకం అమలుకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ పథకానికి ఎలాంటి వడ్డీ, సబ్సీ లేదని మరల తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేశారని అన్నారు. దళితులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లబ్ధిపొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప క్లాత్ స్టోర్ యజమాని శివ, మున్సిపల్ కౌన్సిలర్ ప్రశాంత్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, తెలంగాణ దళిత యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఈర్ల సునిల్‌కుమార్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్, తెరాస నాయకులు కలీం, ఎ.రాజన్న, దేవి శివ, ఆయిళ్ల శంకర్, రాజేష్, గీత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల వార్షికోత్సవం

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం మహాత్మ జ్యోతిబాపులే పాఠశాల వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య భవిష్యత్తుకు పునాది అని, విద్యర్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీ యూటీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్‌రావు, అర్బన్ అధ్యక్షుడు రతన్‌గైన్, పెంచికల్‌పేట్ మండల పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాస్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మామిడిపల్లి రాధాకృష్ణ, టీయూటీఎఫ్ అధ్యక్షులు శాంతి కుమార్, శంకర్, ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఫంక్షన్‌హాల్‌ని పాత రేటు ప్రకారమే కేటాయించాలి

రెబ్బెన , ప్రభాతవార్త :

గోలేటి గ్రామంలో ఉన్న సింగరేణి ఫంక్షన్‌హాల్‌ను గోలేటి ప్రజలకు పాత రేటు ప్రకారమే కేటాయించాలని గోలేటి గ్రామ సర్పంచ్ పోటు సుమలత ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల నుండి సింగరేణి యాజమాన్యం సింగరేణి కార్మికులకు 11 వేల రూపాయలకు కార్మికేతరులకు16 వేల రూపాయలకు కేటాయిస్తున్నారని దీంతో గోలేటి ప్రజలు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గువుతున్నారని తెలిపారు. గోలేటిలోని ప్రజలు అందరూ నిత్యం కూలీ పని చేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని కావున పాత రేటు ప్రకారం అందరికి 5 వేల రూపాయలకు కేటాయించాలని గోలేటి ప్రజల తరపున కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఎంపీటీసీలు లావుడ్య సాగరమ్మ, సోమశేఖర్, దుర్గం శ్రీవాణి, రవీందర్, వార్డు సభ్యులు రవి నాయక్, ఎర్ర స్వప్న, సత్యనారాయణ, సంఘ మిత్ర సిరికొండ శంకర్, నాయకులు శ్రీధర్, భోగే ఉపేందర్, దుర్గం రవీందర్, కిషన్‌గౌడ్, సురేంద్రరాజు, ఆసీఫ్ అలీ, ఎర్రం తిరుపతి, సంతోష్, సోమశేఖర్; బానోత్ కిషన్, సుబ్బారావు, కుమ్మరి



మల్లేష్, జానకి ప్రసాద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# దివ్యాంగుల బస్‌పాస్ మేళా

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో దివ్యాంగులు ఆధార్ కార్డు, ఫోటోను ఆర్టీసి సూపర్‌వైజర్ దుర్గం లక్ష్మణ్‌కు అందించారు. అనంతరం అర్హులైన 7 గురికి దివ్యాంగులు బస్‌పాస్ ఐడీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసి సూపర్ వైజర్ మాట్లాడుతూ ఆర్టీసి ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగులకు బస్‌పాసులు అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, కార్యదర్శి కుమ్మరి హరీష్, కారోబార్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



కంటి వెలుగు శిబిరంను అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం శిబిరం ఏర్పాటు పారదర్శకంగా ఉండాలని తెలిపారు. శిబిరంకు సంబంధించి పలు సూచనలు సలహాలు సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సామాజిక వైద్యశాఖ సూపరింటెండెంట్ డాక్టర్ స్వామి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సుధాకర్ నాయక్, జిల్లా కంటి వెలుగు శిబిరాల క్వాలీటి కంట్రోల్ అధికారిణి, డాక్టర్ రాధిక శిబిరం నిర్వహణ వైద్యాధికారి డాక్టర్ సువర్ణ, క్యాంపు కోఆర్డినేటర్ శ్యామ్‌లాల్, తదితరులు ఉన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం

**-సీఎం కేసీఆర్ విజన్‌తో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజ**
**- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి**
**- ఎన్నికల సమయంలో బీజేపీకి గుణపాఠం చెప్పాలి**
**-జడ్పీటీసీ అనిల్ జాదవ్**

నేరడిగొండ, ప్రభాతవార్త:



బోథ్ నియోజకవర్గంలో దేశంలో మరే రాష్ట్రంలో లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని, ఉమ్మడి పాలనలో వెనుకబాటుకు గురైన తెలంగాణ ప్రాంతం ఇప్పుడు అన్ని రంగాల్లో ముందంజలో ఉందని జడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం సూర్య గార్డెన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ శ్రీనివాస్ గౌడ్, భారత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడారు. రైతుల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ అమలు కావడం లేదన్నారు. పొరుగు రాష్ట్రాలు సైతం తెలంగాణ పథకాలు, పాలన వైపు చూస్తున్నాయన్నారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత బోథ్ నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించగలిగామన్నారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపిస్తున్న కేసీఆర్‌ను మనమంతా మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంఠ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, ప్రతి పక్షాల మాటలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని, ప్రజలతో పథకాలపై చర్చిస్తూ వారిలో చైతన్యం తీసుకురావాలని కోరారు. సీఎం కేసీఆర్ 9ఏండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. పొరుగు రాష్ట్రాలు సైతం తెలంగాణ పథకాలు, పాలన వైపు చూస్తున్నాయన్నారు. నిరంతం రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపిస్తున్న కేసీఆర్ మనమంతా మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సజన్ రాథోడ్, సర్పంచ్ పెంటవెంకటరమణ, సర్పంచ్ వసంత్ జాదవ్, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఆల్వే శేఖర్, మాజీ జడ్పీటీసీ డాక్టర్ జహీర్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ పండరి, బోథ్ మాజీ మార్కెట్ చైర్మన్ దావుల భోజన్న, సర్పంచ్ కిష్టాపూర్ కరణ్‌సింగ్‌కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

బోథ్, ప్రభాతవార్త:



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల 4 సంవత్సరాల ప్రొబేషనరీ కాలం పూర్తి అయిన సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ బోథ్ మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు వినతి పత్రం అందజేశారరు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెగ్యులర్ చేయలేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కార్యాచరణ చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీ, లక్ష్మణ్, ఎంపీఓ ధర్మ, జీవన్‌రెడ్డి, ఏపీఓ జగ్దేరావు, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిరుపేద తల్లిదండ్రుల ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్

**- ఎంపీపీ గోవర్ధన్**
**-లబ్దిదారులకు చెక్కులు అందజేత**

జైనథ్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం నిరుపేద ఆడబిడ్డలకు వారి తల్లిదండ్రులకు వరం లాంటిదని జైనథ్ ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతతి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం జైనథ్ మండల కేంద్రంలో 47 మంది లబ్దిదారులకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణనీ చేశారు. ఒక్కొక్కరికి రూ.1,10,116 పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో జైనథ్ మండల ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టి వెంకట్‌రెడ్డి, జైనథ్ మండల తహసీల్దార్ రాఘవేంద్రరావు, మండల అభివృద్ధి అధికారి గజానన్‌రావు, జైనథ్, దీపాయిగూడ, హాసీంపూర్, దుమాల దేవన్న, బొల్లి గంగన్న, పి సాంబులు పాల్గొన్నారు.

## బేల ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా ఎండి అఖిల్

బేల, ప్రభాతవార్త:



మండల ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా ఎండీ అఖిల్‌ను నియమిస్తూ బుధవారం నియామక పత్రాన్ని ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు మునిగెల నర్సింగ్ అందజేశారు. ఈసందర్భంగా అఖిల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఫైజుల్లాఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగన్న, సంజయ్ గుండవార్, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, మాజీ మార్కెట్‌చైర్మన్ వామన్‌రావు, వాంక్డే, మండల ఎస్టీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్రకాంత్ మడావి విఠల్‌రావు దేశ్‌తాడే, జైనథ్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పిడుగు స్వామి, మాజీ సర్పంచ్ రూప్‌రావు వాంక్డే, షేక్ అబ్బు పాల్గొన్నారు.

## శుద్ధజల ప్లాంటును ప్రారంభించిన జడ్పీ చైర్మన్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుద్ధ జల ప్లాంటును ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ ప్రారంభించారు. జడ్పీ నిధులు రూ.5లక్షలతో ఈ ప్లాంట్‌ను మంజూరు చేయగా, బుధవారం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్జీ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ శుద్ధ జల ప్లాంటును సద్వినియోం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో ముందుందనాన్నరు. మన ఊరు మనబడి కార్యక్రమంతో పాఠశాలలు వైభవాన్ని సంతరించుకున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శోభబాయి, జడ్పీటీసీ ఆర్క పుష్పలత, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అంజాద్, పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రే, నాయకులు సుఫీయన్, మాజీ ఎంపీపీ కనక తుకారాం, ఇంద్రవెల్లి సర్పంచ్ గాంధారి సుంకట్రావు పాల్గొన్నారు.

## అలరించిన కవి సమ్మేళనం

ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కవి సమ్మేళనం ఆహుతులను ఆలరించాయి. ఈ కార్యక్రమంలో కవులు ఇందారపు మధూకర్ శర్మ, చిలుకూరి రాధాకృష్ణచారి, శ్రీరామ్ సత్యనారాయణ, డిల్లీ విజయ్‌కుమార్, వైద్య పూర్ణచందర్ కిల్లీ వెంకట్రావు డి.వివేక్,కవితగానం చేశారు. గ్రంథాలయ సిబ్బంది ఎం.వెంకటరమణ, జి.సతీదేవి, బి.సదానందం, మజీద్, సలీం, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

జైనథ్, ప్రభాతవార్త:



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వారి సర్వీస్ నాలుగు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా మండల ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు మారిశెట్టి గోవర్ధన్‌ని, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని గజానన్‌రావు, మండల తహసీల్దార్ రాఘవేంద్రరావు, మండల పంచాయతీ అధికారి వెంకటరాజుని జడ్పీటీసీ అరుంధతి వెంక్‌రెడ్డి, భోరజ్ ఎంపీటీసీ సభ్యులు కాట్కూరి మహేందర్, దీపాయిగూడ, లక్ష్మీపూర్ సర్పంచ్‌లను శాలువాలతో కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## త్వరలోనే పోడు భూముల పట్టాలు పంపిణీ

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ, గిరిజన రైతులకు త్వరలోనే పోడు భూముల పట్టాలు పంపిణీ చేస్తామని ఉట్నూర్ ఎంపీపీ జైవంత్‌రావు తెలిపారు. ఉట్నూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి, గాదిగూడ మండలాలకు చెందిన సుమారు రెండు వేల పోడు భూముల దరఖాస్తులపై ఆయన సంతకాలు చేశారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్‌ల ఆదేశాల మేరకు ఆ దరఖాస్తులపై సంతకాలు చేశానని ఎంపీపీ తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం విఫలం

**-బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**

మంచిర్యాల, ప్రభాతవార్త




ఎల్లంపల్లి ప్రాజెక్టు క్రింద లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ముంపునకు గురై భూములు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో ముంపు బాధిత భూ నిర్వాసితులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందవు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం ఏఓని ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న పరిహారం చెల్లించాలని వినతి పత్రం రఘునాథ్ అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించి 14 ఏండ్లు దాటిన ఇప్పటి వరకు భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని అన్నారు. అప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడున్న టిఆర్ఎస్ ప్రభుత్వం బాధిత కుటుంబాకు నష్టపరిహారం చెల్లించాక వారిని కార్యాలయాల చుట్టూ తింపుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న దివాకర్ రావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీగా ఉన్న ప్రేమ్ సాగర్ రావు అప్పుడు ప్రాజెక్టు నిర్మాణంలో కమిషన్లు దండుకుని పేదప్రజలకు అన్యాయం చేశారని అన్నారు. ఎల్లంపల్లి ముంపు బాదితులకు రావాల్సిన బకాయిలు చెల్లించే వరకు బిజేపి తరుపున పోరాటం చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం వారికి పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొప్పు కిషన్, దమెరకుంట నర్సయ్య, శ్రీరామ్, బెక్కం భూమేష్, తోట మల్లికార్జున్, పట్టి వెంకట కృష్ణ, ముదాం మల్లేష్, రెడ్డిమల్ల అశోక్, అమిరిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణ శివారులోనఇ చించోలి(బి) గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఈద్గా పనులను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి బుధవారం రోజు పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని, ఈనెల 18వ తేదిన రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ చేతులమీదుగా ఈద్గా ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు నూతన ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, డీఎస్పీ జీవన్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని వినతి పత్రం

జన్నారం, ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శలను రెగ్యులరైజ్ చేయాలని ఎంపిపి సరోజన, జెట్పిటిసి ఎర్ర చంద్రశేఖర్‌లకు పంచాయతీ కార్యదర్శలు వినతిపత్రాన్ని అందజేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులనాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం పూర్తి అయిన సందర్భంగా బుధవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పంచాయతీ కార్యదర్శలు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సరోజన, జెడ్పిటీసి చంద్రశేఖర్లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయని యెడల ఈ నెల 28 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కార్యాచరణ చేపట్టుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూతారి వినయ్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జాడి గంగాధర్, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు రియజుద్దిన్, ఎంపిడిఓ అరుణ రాణి, ఎంపీఓ రమేష్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

హాజీపూర్, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నియామకం చేయబడి పంచాయతీ కార్యదర్శులుగా పనిచేసిన ప్రతి ఒక్కరిని రెగ్యులరైజ్ చేయాలని మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీపీ మందపల్లి స్వర్ణలత, ఎంపిడిఓ మహ్మాద్ అబ్దుల్ హైలను కోరారు. సమస్యల పరిష్కరించాలని ఎంపీపీ, ఎంపీడిఓలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శలు నియామకం జరిగి 2023 ఏప్రిల్ 11వ తేదీకి నాలుగు సంవత్సరాల ప్రొఫెషనరి, ప్రొబేషనరి కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు. అంతేకాకుండా గత రెండు సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ విధానంలో ప్రజలకు సేవలు అందిస్తున్న కార్యదర్శులను క్రమబద్ధికరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి. మల్లేష్, రాజేష్, ఉదయ్ కుమార్, శ్రీనివాస్, గణేష్, ప్రతిభ, రాజమణిలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్

మందమర్రి, ప్రభాతవార్త



బుధవారం మందమర్రి ఏరియాలోని సిఈఆర్ క్లబ్‌లో ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్ కౌనిసలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్‌లో 61 క్వార్టర్ ప్రకటించగా 106 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. 24 మందికి సినియార్టీ ప్రకారం కౌన్సిలింగ్ ద్వారా పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టు జియం ఓదేలు, కెకె గ్రూప్ ఏజెంట్ రాందస్, పిఎం. శ్యాంసుందర్, ఐఈడి, డివైఎస్ఈ ఫణి కుమార్, సీనియర్ పిఓ ఎండి ఆసిఫ్, పర్సనల్ డిపార్‌మెంట్ ఓఎస్ రాజలింగు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు వాల్మీకి రవికి ప్రగాఢ సంతాపం తెలియజేసిన రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వాల్మీకి రవి రిపోర్టర్‌గా పలు సేవలు అందించి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన విషయం తెలిసిందే. యరణజంచిన వాల్మీకి రవి కుటుంబానికి రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మిట్టపల్లి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పిల్లి రవికిరణ్‌లు వాల్మీకి రవి చిత్రపటానికి పూల మాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. రవి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం దశ-దిన కర్మ కార్యక్రమానికి యాభై కేజిల బియ్యాన్ని రామకృష్ణాపూర్ ప్రెస్‌క్లబ్ తరుపున అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ వాల్మీకి రవి కుటుంబానికి అన్నివేళలా రామకృష్ణాపూర్ ప్రెస్ కమిటి అండగా ఉంటుందని తెలియజేశారు. తమ మిత్రుడు తోటి జర్నలిస్టు తమ ముందు ఇక లేరు అన్న మాట జీర్ణించుకోలేకపోతున్నాం అన్నారు. ఎప్పుడు ప్రజల సమస్యలపై పోరాడుతూ వార్త సేకరణ చేసేవాడు అని కొనియాడారు. అతికొద్ది కాలంలోనే ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తు ప్రజల మన్నలను పొందినటువంటి వ్యక్తి అని తెలిపారు. ఆ కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు ప్రభుత్వం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ముధోల్, ప్రభాతవార్త :



ప్రజలెవరు కంటి సమస్యలతో బాధపడవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం తానూర్ మండలంలోని కోలూర్‌లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కంటి చూపుతో బాధపడేవారు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమలో ఆత్మ అధ్యక్షుడు పోతారెడ్డి, మాజీ ఎంపిపి బాశెట్టి రాజన్న, ఎంపివో మోహన్‌సింగ్, ఉప సర్పంచ్ యోగేష్, నాయకులు సురేష్ పటేల్, సాయినాథ్, ధర్మేంధ్ర, సాయెంధర్, కారోబారి నర్సారెడ్డి, వార్డు సభ్యులు, గంగాధర్‌పాటిల్, ఏఎన్ఎం, ఆశా కార్యర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం సందర్భంగా వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లను, బియ్యం అందజేత

మంచిర్యాల, ప్రభాతవార్త




మంచిర్యాల హై-టెక్ సిటీ కాలనీలోని వెలుగు ఫౌండేషన్ కార్యాలయంలో రంజాన్ మాసం సందర్భంగా వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు 50 మందికి రంజాన్ కిట్లు, బియ్యం అందజేయడం జరిగింది. ఎన్టీఆర్ నగర్, రాళ్ళపేట, జఫర్ నగర్‌కు చెందిన పలు పేద కుటుంబాలకు రిటైర్డ్ ఉపాధ్యాయురాలు రఫియా సుల్తానా సౌజన్యంలో సుమారు 50 మందికి రంజాన్ కిట్లు, 20మందికి 10కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు మడపు రాంప్రకాష్ అరుణ, రంజాన్ మాసం ప్రాముఖ్యతను వివరించారు. 30 రోజులు ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు పాటించి, అల్లాహ్ను ఆరాధిస్తారని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, అందరి ఇళ్ళలో ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. వెలుగు ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు మడుపు అరుణ ముస్లింలు పాటించే ఉపవాస దీక్షలు తాను హిందువు అయి ఉండి కూడా గత 5 ఏళ్ళుగా ప్రతి ఏటా ఉపవాస దీక్షలు చేపట్టి, ప్రతి ఏటా రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడం హర్షణీయమని, వచ్చే ఏడాది నుండి రంజాన్ కిట్లను మరింత మందికి అందించడానికి కృషి చేస్తానని విశ్రాంత ఉపాధ్యాయురాలు రఫియా సుల్తానా అన్నారు. గత 5 ఏళ్ళుగా ముస్లింలతో పాటు తాను సైతం కఠోర ఉపావాస దీక్షలు పాటిస్తానని రంజాన్ మాసంలో ఈ లైలంతుల్ ఖద్ర్ ఉంటుందని, 20వ రోజు నుండి చేసి సంఖ్యలో 29వ రోజు రంజాన్ మాసం 20వ రోజు వరకు లైలతుల్ ఖద్ర్ ఉందని, లైలతుల్ ఖద్ర్ పొందిన వారికి మోక్షం ప్రాప్తిస్తుందని, లైలతుల్ ఖద్ర్ విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు మడుపు రాంప్రకాష్, మడుపు అరుణ రఫీ సుల్తానా అబ్దుల్ రహీం,మహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఫోటో ఓటరు జాబితాలో రూపొందించాలి

**... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

*ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :*

స్పష్టమైన ఫోటో ఓటరు జాబితా రూపొందించేందుకు కార్యచరణ తయారు చేసి పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధ వారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్లర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్‌డీఓలతో ఫక్షటో ఓటరు జాబితా రూపొంది ంచడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలు లేకుండా స్పష్టమైన ఫక్షటో ఓటరు




జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాబితా నుండి ఓటర్ వివరాలను తొలగించేందుకు ఫారం 7 ద్వారా దరఖాస్తును పూర్తి చేసి క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులతో పరిశీలన జరిపి వివరాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని,



డూప్లికేట్ ఓటరు కార్డు కలిగిన వారికి నోటీసులు జారి చేసి తొలగింపు చర్యలు చేపట్టాలని, 2 లేదా ఎక్కువ ప్రదేశాలలో నమోదు ఉన్న ఓటరు జాబితాలో నమోదు ఉన్న ఓటరు వివరాలను ఒకే దగ్గర ఉంచి మిగతా చోట్ల తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మరణించినా, చిరునామా మారిన వారి వివరాలను విచారించి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

నూతన ఓటరు నమోదు, సవరణ కొరకు ఫారం 6,7,8 వారముల ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో విచారణ జరిపి ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా తయారీకి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గల వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, ఆర్‌డిఓ రాజేశ్వర్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు నమోదు, సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను ఆయా మండలాల తహసీల్దార్లు, ఉపతహసీల్దార్లు, సంబంధిత అధికారులతో దరఖాస్తులను పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేక స్పష్టమైన ఓటరు జాబితా తయారీకి చర్యలు తీసుకున్నామని తెలిపారు.

# బీజేపీ బూటకపు మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు

**- ఎమ్మెల్యే జోగురామన్న**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

ప్రజలను మోసం చేసి వారిని పక్కదోవ పట్టించడంలో బీజేపీ నేతలు పీహెచ్‌డీలు చేశారని, అయినప్పటికీ వారి బూటకపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జోగురామన్న స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జైజవాన్‌నగర్‌కు చెందిన నలభై మంది యువకులు బీజేపీ పార్టీని వీడీ బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ దేశ సంపదను కొల్లగొట్టిన వ్యక్తులకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ఇస్తోందని, సంపదను విదేశాలకు దోచుకెళ్లిన వారి 19 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడం అందుకు నిదర్శమని పేర్కొన్నారు. దేవుడి పేరు మీద రాజకీయాలు చేస్తూ బీజేపీ నాయకులు పబ్బం గడుపుకుంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కో ఆప్షన్ సభ్యులు సంజీయ్, నాయకులు గోలి శంకర్ పాల్గొన్నారు.

# ప్రతీపక్ష పార్టీల మాటలను తిప్పికొట్టాలి

**- సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యం**
**- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ తరహా పథకాలేవి**
**- మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పార్టీ మారడం ఖాయం**
**- కాంగ్రెస్, బీజేపీపై విరుచుకుపడ్డ మంత్రి**
**- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

**మొదటిపేజి తరువాయి :** ప్రతిపక్ష పార్టీల మాటలు విని ప్రజలు తమ బ్రతుకులను ఆగం చేసుకోవద్దని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు.నిర్మల్ పట్టణం లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా ఇంచార్జి గంగాధర్‌గౌడ్‌లు ముఖ్య అతిథు లుగా హాజరై మాట్లాడారు. గత తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి మంత్రి వివరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని





మంత్రి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మరే రాష్ట్రంలో లేని అభివృద్ధి, ఉమ్మడి పాలనలో సాగునీటి కొరత కారణంగా రైతులు వర్షాధార పంటలు సాగుచేసేవారని, అయితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం సాగునీటి రంగానికి పెద్దపీట వేసిందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు మరమ్మత్తులు, కాలువల ఆధునీకీకరణ, మిషన్ కాకతీయ పథకంలో భాగంగా చెరువులను బాగుచేశారన్నారు. దీంతో రైతులకు సరిపడా రెండు పంటలకు సాగునీరందుతుందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుభీమా, ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి మంచినీళ్లు, 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఊరు వాడ వాడల రహదారుల నిర్మాణం ఇలాంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణ ప్రజల బతుకులు బాగుపడ్డాయని, ప్రతిపక్ష పారఈ్ట నేతల కళ్లబొల్లి మాటలు నమ్మి బ్రతుకులు ఆగం చేసుకోవద్దని కోరారు. మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఎక్కడ ఉన్నావో తెలిసిందా? అని పండ్లు, పూలు పెట్టుకున్నారు, పుస్తె కట్టడం మాత్రమే మిగిలి ఉందని, గతంలో మహేశ్వర్‌రెడ్డి గురించి తాను చేసిన వ్యాఖ్యలు నిజమయ్యాయని, ఆయన నేవో, రేపో బీజేపీ పార్టీలో చేరడం ఖాయమని స్పష్టంచేశారు. ఉమ్మడి పాలనలో వెనుకబాటుకు గురైన తెలంగాణ ప్రాంతం ఇప్పుడు అన్ని రంగాల్లో ముందంజలో ఉందని అన్నారు. రైతుల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ అమలు కావడం లేదన్నారు. పొరుగు రాష్ట్రాలు సైతం తెలంగాణ పథకాలు, పాలనవైపు చూస్తున్నాయన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్ జిల్లా కేంద్రంలో విద్యా, వైద్య, ఆరోగ్య రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించగలిగామని అన్నారు.రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, ప్రతిపక్షాల మాటలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతీ గడప గడపకు తీసుకువెళ్లాలని పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచారని, రూ.400 ఉన్న వంటగ్యాస్ ఏకంగా రూ.1200 లకు పెంచారని మండిపడ్డారు. దేశానికి అన్నంపెట్టే రైతన్నల కడుపుకొట్టిందిమోదీ ప్రభుత్వంకాదాని అని నిలదీశారు. సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడు తున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, ఎన్నికల సమయంలో బీజేపికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సమా వేశంలో బీఆర్‌ఎస్ నిర్మల్ పట్టణ బీఆర్‌ఎస్ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయం

**--జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్**

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లా క్రీడా కారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, జిల్లా క్రీడా, యువజన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి బ్యాడ్మింటన్ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన క్రీడాకారుడు స్థితప్రజ్ఞా రెడ్డి ఇజ్రాయిల్లో జరిగిన బి. డబ్ల్యు.ఎఫ్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాల్గొన్నారని, పళ్లెం రాజలింగు మాస్టర్-70 ప్లస్లో గావాలో జరిగిన జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొని కాంస్య పతకం సాధించి కొరియాలో జరుగనున్న అంతర్జాతీయ స్థాయి టోర్నమెంటుకు ఎంపిక కావడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో మరింత మంది క్రీడాకారులు క్రీడా రంగంలో నైపుణ్యత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షుడు వాసు, కోశాధికారి సత్యపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి మధు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీ ఆధ్వర్యంలో వాహనాల బహిరంగ వేళం పూర్తి

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

జిల్లా ఎస్పీ సి.హెచ్. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సీజ్‌చేసిన వాహనాలకు బుధవారం రోజు పోలీసు సాయుధ దళా కార్యాలయంలో బహిరంగ వేళం నిర్వహించారు. ఈ బహిరంగ వేళంపాట కార్యక్రమానికి ప్రజలు, వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుల ఆధీనంలో ఉన్న ఎవరూ గుర్తించనటువంటి, ఎవరికి సంబంధించినవో తెలియని, ఎవరు తీసుకువెళ్లని వాహనాలను ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆరు నెలల గడువు ముగియడంతో, ఎవరూ



స్పందించకపోవడంతో వాటిని స్థానిక పోలీస్‌హెడ్ కోటర్స్‌నందు కమిటి నిర్ణయించిన 41 వాహనాలను 2 భాగాలుగా విభజించడం జరిగిందన్నారు. మొదటి భాగంలో 20 ద్విచక్ర వాహనాలు ఉంటాయని, రెండవ భాగంలో 21 ద్విచక్ర వాహనాలుగా కమిటి నిర్ణయించిందన్నారు. ఈ రెండు భాగాలను అస్లంఖాన్ అనే వ్యక్తి మొదటిది 1,00000 రూపాయలకు, రెండవది రూ.1,11,000 లకు కొనుగోలు చేశారన్నారు. అందులో మొత్తం 41 ద్విచక్ర వాహనాలకు సంబంధించి రూ.2,11,000 రూపాయలను కొనుగోలుదారులు చెల్లించి వాహనాలను తీసుకెళ్లడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ వేలంపాటలో అదనపు ఎస్పి(ఏఆర్) వెంకటేశ్వర్లు, డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఎస్బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఎంటిఓ వినోద్, ప్రజలు, వ్యాపారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను మరోసారి దృవీకరించాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్





నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి దృవీకరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం రోజు హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఓటరు జాబితాలో పిఎస్ఈ ఎంట్రీ దృవీకరణ, ఓటరు ఎపిక్‌కార్డుల జారీ, బూత్ లెవల్ అధికారుల నియామకం అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ ఫోటో సిమిలర్ ఎంట్రీ మొదటి దఫా కింద క్షేత్రస్థాయిలో తొలగించిన ఓట్ల వివరాలను మరోసారి పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు జాబితా నుంచి తొలగించామని, తొలగించిన ఓట్లకు సంబంధించిన సంపూర్ణ సమాచారం తమ వద్ద అందుబాటులో ఉండాలని, తొలగించిన ఓట్ల వివరాలను మరోసారి పరిశీలించి ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు అవసరమైన డాక్యుమెంట్లు ఉన్నాయో లేవో దృవీకరించాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో బూత్‌స్థాయి అధికారులు కీలకపాత్ర పోషిస్తారని, ప్రైవేటు వ్యక్తులను బూత్‌స్థాయి అధికారులుగా నియమించవద్దని, ఎక్కడైనా అలా ఉంటే తొలగించి ప్రభుత్వ సిబ్బందిని నియమించాలని ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్‌వో లోకేష్, ఆర్డీవో స్రవంతి, రవికుమార్, డిటి అనిరుద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాదికారిని కలిసిన పౌండేషన్ ప్రతినిధులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



అమెరికన్ ఇండియా పౌండేషన్ ప్రతి నిధులు బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నూతనంగా డిఈవో భాధ్యతలు స్వీకరించిన రమేష్‌ను కలిసి పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న ప్రాజేక్టుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జెండర్ ఈక్విటి కో అర్డినేటర్ పద్మజ, ప్రతినిధులు మహేందర్, శైలజ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యారన్ సబ్సిడి వెంటనే కార్మికులకు చెల్లించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




బతుకమ్మ చీరాలకు సంబందిచిన యారన్ సబ్సిడి వెంటనే అందించాలని తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ అన్నారు. బుధవారం చేనేత జౌళి శాఖ కార్యాలయం ఎదుట యారన్ సబ్సిడి విడుదల చేయాలని కార్మికులు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముషం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం బతుకమ్మ చీరలకు సంబంధించిన పవర్‌లూం కార్మికులకు కూలీ సర్దుబాటులో పేరుతో 2018 సంవత్సరం 10శాతం యారన్ సబ్సిడిని అందిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. బతుకమ్మ చీరల ఉత్పత్తికి అర్డర్లను ఇచ్చి ఉత్పత్తి ప్రారంబించే దశలో ఉన్న సందర్భంగా కార్మికులకు మాత్రం ఇప్పటివరకు 2019 సంవత్సరం వరకే యారన్ సబ్సిడి అందించిన పరిస్థితి ఉందని మూడు సంవత్సరాలకు సంబంధించిన సబ్సిడి కార్మికులకు పెండింగ్‌లో ఉందని అన్నారు. సబ్సిడి కార్మికులకు కాలయాపన చేయకుండ వెంటనే అందించాలని అన్నారు. సబ్సిడి అందించకుంటే పెద్ద ఎత్తున అందోళన పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు కోడం రమణ, గోవిందు లక్ష్మణ్, గుండు రమేష్, మునిందర్, చంద్రకాంత్, గణేష్, రాజశేఖర్, సురేష్, సందుపట్ల పోచమల్లు, గణేష్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి మార్గంతోనే సమాజంలో శాంతి

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



భక్తి మార్గంతోనే సమాజంలో శాంతి నెలకొంటుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం స్థానిక రాజేష్ థియేటర్ సమీపంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే బభూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గ పరిధిలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతోపాటు అష్టఐశ్వర్యాలను కల్పించి చల్లగా చూడాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఆలయ నిర్మాణంలో తనవంతు సహాయ, సహాకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మంచికట్ల దయాకర్, మేకల సదానందం యాదవ్, నాయకులు పిఎస్.అమరేందర్, అచ్చ వేణు, తానిపర్తి గోపాల్ రావు, అడప శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, అందె సదానందం, మైస రాజేష్, నీలారపు రవి, వంగ వీరాస్వామి, బండ రాము, మంథని సంపత్ తదితరులున్నారు.

## నేడు కేశనపల్లిలో శ్రీపాద రావు వర్ధంతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత శ్రీపాద రావు 24వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని శ్రీపాద రావు విగ్రహం వద్ద ఈ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ సెల్, బిసి సెల్, యువజన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు వర్ధంతి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## దేవదుర్గ్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా ఎస్.కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిజెపి ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్‌ను కర్ణాటకలోని దేవదుర్గ్ నియోజక వర్గ ఎన్నికల ఇన్‌ఛార్జిగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జెడ్పి నడ్డా నియమించారు. తెలం గాణకు చెందిన 20 మంది బిజెపి నేతలకు వివిధ నియోజక వర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. మోర చ జాతీయ కార్యదర్శిగా, కర్ణాటక రాష్ట్ర ఇన్‌ఛార్జిగా గత మూడేళ్లుగా పని చేస్తున్న ఎస్.కుమార్, అక్కడి 36 ఎస్సీ నియోజక వర్గ కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూనే దేవదుర్గ్‌లో పూర్తిగా ఇన్‌ఛార్జిగా వ్యవహరించాలని రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశించారు.

## చెరుకు పంట పరిశీలన

హాజీపూర్, ప్రభాతవార్త



మండలంలోని దొనబండ గ్రామానికి చెందిన బొప్పనపల్లి రమేష్ చెరుకు సాగు చేస్తున్న మండల వ్యవసాయ అధికారిణి మార్గం రజిత బుధవారం చెరుకు పంటను సందర్శించారు. ఈ సందర్భంగా రైతుకు చెరుకు సాగులో వెలకువలను తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రస్తుతం కోత దశలో ఉందని, ఎకరానికి 15 నుంచి 18 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. చెరుకు సాగు చేపట్టాలనుకునే రైతులు ప్రారంభం నుండే సరైన యాజమన్య పద్దతులు పాటించాలని కోరారు. ఏఓ వెంట ఏఈఓ కనకరాజు ఉన్నారు.

## మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత

### - ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్

ముత్తారం, ప్రభాతవార్త.



మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత ముత్తారం ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ అన్నారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ సమీపంలోని ఫారెస్ట్ భూమిలో ఉపాధి హామీ పనుల కింద నాటిన మొక్కలను ఆయన బుధవారం పరిశీలించారు. కొన్ని మొక్కలు చనిపోయిన ఉండటాన్ని గమనించి, పనులు నిర్వర్తిస్తున్న వారికి సూచించారు. వేసవి దృష్ట్యా నిత్యం మొక్కలను నీటిని పట్టాలని, ఈ నెల చివరికల్లా మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించరాదని, మానవాళి మనుగడకు మొక్కలు ప్రముఖ పాత్రను పోషిస్తాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సముద్రాల రమేష్, ఎంపిఓ వేణుమాదవ్, ఈసి రాజేశం, టెక్నికల్ అసిస్టెంట్ ఓంకార్, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి మనోజ్, ఫీల్డ్ అసిస్టెంట్ మమత ఉన్నారు.

## ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని ఆవరణలో వేసవి కాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సుమన్ కార్మికులకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ తగిలినప్పుడు ప్రథమ చికిత్స గురించి వివరించారు. కార్యక్రమంలో గని ఎస్ఓ కె.సురేష్ కుమార్, అడిషనల్ మెనేజర్ సుధీర్ కుమార్, టిబిజికెఎస్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎస్.రామస్వామి, సంక్షేమాధికారి జి.రవీందర్, ఇతర అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.